

# వేప చిగురు తియ్యబడింది!

[ తెర లేచింది. అందమైన హాలు. మధ్యగా ఉన్న పెద్ద సోఫాలో కూర్చున్న ఆనందరావు, గాజు గ్లాసులో ద్రవాన్ని నెమ్మదిగా తాగుతున్నాడు. అతనికి ముప్ఫై సంవత్సరా లుంటాయి. నైట్ డ్రెస్‌లో ఉన్నాడు. కొద్దిగా మాసిన గెడ్డం, నుదురు మీద పడుతున్న జుత్తు అతని అందాన్ని మరుగు పరుస్తున్నాయి. అతని ఎదురుగా టీపాయ్ మీద బ్రాందీ సీసా, ఓ గ్లాసు ఉన్నాయి. టీపాయ్‌కి అటూ ఇటూ రెండు చిన్న సోఫాలున్నాయి. ఆ హాలుకి అందమైన తెరలతో గూడు ద్వారాలు—ఒకటి వీథిలోకి, మరొకటి ఇంటి లోపలికి, మధ్యగా ఉన్నది ఆనందరావు గదిలోకి. హాల్లో ఓ మూల టేబులు, కుర్చీ ఉన్నాయి. టేబులుమీద కొన్ని పుస్తకాలు చిందరవందరగా సభ చేసుకుంటున్నాయి. గోడలకి చక్కని ప్రకృతి దృశ్యాలు వేలాడుతున్నాయి. ధనవంతులు తనలో కాపుర ముంటు న్నారని మూగగా చెబుతూంది హాలు.

గ్లాసు ఖాళీ అయింది. ఆనందరావు గ్లాసులోకే సీసా వంపాడు. బోసిగా నవ్వింది సీసా. ]

ఆనందరావు : ( సీసాలోకి దిగులుగా చూస్తూ ) మై డియర్ బాటిల్! మై లాఫ్ విత్ మై జోక్స్? లైక్ ది జాఫ్! ( చిన్నగా నవ్వుతాడు. ) నరసయ్యా! ( సీసా టీపాయ్ మీద ఉంచేశాడు. ) నరసయ్యా!

నరసయ్య : ( లోపలినుంచి ) వస్తున్నా, బాబూ!

ఆనందరావు : ( సోఫామీద ఉన్న పుస్తకం తీశాడు. ధ్యాసలోకి చూస్తూ పేజీలు తిప్పు తున్నాడు. )

( నరసయ్య తువాలుతో చేతులు తుడుచుకుంటూ వచ్చాడు. మోచేతులు దిగని పొట్టి చేతుల చొక్కా, పంచె, నెరిసి నెరి యని జుట్టు. ఏభై ఏళ్ళుంటాయి. ఆనందరావుని పలకరించాడు. )

నరసయ్య : ఏంగావాలి, బాబూ?

ఆనందరావు : బాటిల్! కొత్త సీసా!

నరసయ్య : బాబూ ... మీరు ...

ఆనందరావు : నరసయ్యా! ముందు సీసా తీసుకురా. తరవాత నీ సంగీతం వింటాను.

నరసయ్య : ( యజమాని వంక ఓ సారి జాలిగా చూసి, ఎదురుచెప్పలేక లోనికి వెళ్ళాడు. )

ఆనందరావు : ( పుస్తకం సోఫాలో పడేశాడు. జేబు లోంచి ఒక చిన్న ఫోటో తీసి దీర్ఘంగా చూస్తున్నాడు. అతని ముఖంలో విచారం నాట్యం చేసింది. కొద్దిసేపటికే కళ్ళనిండా నీళ్ళు చేరాయి. )

( నరసయ్య నిండు సీసా తెచ్చి టీపాయ్‌మీద పెట్టాడు. )

నరసయ్య : బాబూ!

ఆనందరావు : ఆఁ. ఆఁ. (కళ్ళొత్తుకున్నాడు. ఫోటోని కాస్సేపు గుండెల మీద ఆనించుకుని, పదిలంగా జేబులో దాచుకున్నాడు. )

నరసయ్య : ( టీపాయ్ దగ్గిర నేలమీద చతికిలబడ్డాడు. దీక్షగా ఆనందరావు ముఖంలోకి చూశాడు. ) బాబూ! ఈ మధ్దిన మీరు అద్దంలో సరిగా చూసుకుంటున్నారా?

ఆనందరావు : ( పరిమళం లేని నవ్వుతో ) అద్ద మెందుకు, నరసయ్యా, నిండు గ్లాసులో బ్రహ్మాండంగా కనబడుతుంది! ఏదీ ఓ గ్లాసు?

నరసయ్య : యేళాకోళం కాదు, బాబూ! మిమ్మల్ని సూస్తుంటే నా కేడుపొస్తుంది. ఈ సీసాల గొడవ తప్ప సెతీదీ మీకు నేనే గేపకం సెయ్యాలి. బోయినం సరిగా సెయ్యరు. వారానికైనా గెడ్డం సేసుకోరు. మరీ సంటిపిల్లాడై పోతన్నారు!

ఆనందరావు : చిన్నప్పట్నించీ నన్ను ఎత్తుకు పెంచావుగా — అందుచేత నే నెప్పుడూ నీకు చంటివాడిలాగే కనబడతాను. ఇంతకీ గ్లాసివ్వనంటావ్!

నరసయ్య : ( నిట్టూర్చాడు. ) ఇవ్వక తప్పుతాదా! నే నివ్వకపోయినా మీరే తీసుకుంటారు. మిమ్మల్ని కట్టేయడానికి నే నెవర్నిలే, బాబూ? ( కంఠం దిగులుతో వణుకు తూంది. ) ఏళ్ళతరబడి రాత్రీ పగలూ అనకుండా మీ ఇంటో పడున్న నౌక రోణ్ణేగా! ( సీసా మూత తీసి గ్లాసు ఒంపాడు. ) తీసుకోండి, బాబూ, తీసు

కోండి. ( గ్లాసు అందించాడు. చొక్కాతో కళ్ళు వత్తుకుంటున్నాడు. )

ఆనందరావు : గ్లాసు అందుకుని తాపీగా రెండు గుటకలు వేశాడు. ) నరసయ్యా! అనవసరంగా బాధపడుతున్నావు. నిన్నెప్పుడైనా పొరకన్నా చూశానా నేను?

నరసయ్య : పూర్వేదు, బాబూ! అందుకే మీ రిలా తాగుతా ఉంటే పూర్ఫేక పోటం.

ఆనందరావు : నువ్వు చాలా మంచివాడివి గాని. నన్ను తాగద్దని బలవంతం చెయ్యకు.

నరసయ్య : తాగితే ఆరోగ్గెం పాడై పోద్ది, బాబూ!

ఆనందరావు : ( విచారంగా ) నా ఆరోగ్యం ఎవరిక్కావాలి! అసలు నే నెవరికోసం బ్రతకాలి? తాగి తాగి చచ్చిపోతాను.

నరసయ్య : బాబూ! అలా మాటాడకండి. మీరు ... మీరు లేకపోతే ... ( దుఃఖంతో గొంతు పూడుకుపోయింది. )

ఆనందరావు : నరసయ్యా! ఈ తాగుడు మానేసి, ఎప్పుడూ మరిచిపోలేని దాన్ని ఎప్పుడూ తలుచుకుంటూ — భరించలేను. ఈ రెండేళ్ళుగా నే నెంత నరకం అనుభవిస్తున్నానో నీకూ తెలుసు. ( రెండు గుటకలు తాగాడు. గ్లాసుని చూపిస్తూ ) దీనికీ, నాకూ మాత్రం విడాకు లేర్పాటు చెయ్యకు.

నరసయ్య : అలా అంటే ఎలా చెప్పండి, బాబూ! మీ రెప్పుడూ సుకంగా ఉండాలి. సంతోషంగా ఉండాలి. మీరు కళ్ళ నీళ్ళెట్టుకుంటే సూళ్ళేను. మీరు మళ్ళీ మునుపట్లా ఆయిగా తిరగాలి.

ఆనందరావు : నీకు తెలియదు, నరసయ్యా! నా లక్ష్మి లేని జీవితం వ్యర్థం. లక్ష్మి నా జీవితంలో వెన్నెల జల్లి మాయమైంది. నవ్వులతో అమృతాన్ని రుచిచూపించి అంతలోనే ఎటో వెళ్ళిపోయింది. ఎలా మరిచిపోను? ఎలా జీవించను?

నరసయ్య : బాబూ! పున్నమి నా వెన్నెల్ని అమావసదాకా మూటకట్టుకో గలవా! ( బతిమాలుతూ, బుజ్జగింపుగా ) జరిగిపోయిందాన్ని తలుసుకుంటూ కూసుంటే లాబమేటి, బాబూ! బతుకు మళ్ళీ పున్నమి సేసుకోవాలి. తియ్యగా సూసుకోవాలి. నా మాటిని మీరు పెళ్ళి సేసుకోండి, బాబూ!

ఆనందరావు : పెళ్ళా? నాకు!

నరసయ్య : మీకేం, బాబూ? పెద్ద వయసై పోయిందేటి! రే పొచ్చే మాగ పున్నానికి ముప్పై యెడతా యంతేగా. సేసుకోండి, బాబూ! సిన్నమ్మ గారు అలా అలా ఇంటో తిరుగుతా ఉంటే లచ్చిందేవిలా గుంటారు. యాడాది తిరిగేసరికి మీ కో బుజ్జిబాబు ... బోసిబోసిగా నవ్వుతూ, అచ్చం మీలాగే ... ( దాను దాను పెరిగె ఆనందానుభూతితో ) నాకు పిల్లలంటే బలే ఇష్టం, బాబూ, నేనే యెత్తుకు నాడిస్తాను. నాకు బలే సంతోసంగా ఉంది — యెన్నాళ్ళయిందో

# నాటిక

## ఇందులో జీవితాలు

ఆనందరావు

నరసయ్య

శారద

## స్థలం:

ఆనందరావు ఇంటి హాలు.

## సమయం

ఓ రోజు రాత్రి తొమ్మిది గంటల తరవాత—

సిన్నపిల్ల న్నెత్తుకోని! ... తలుసుకుంటే ఎంత బాగుంది! 'కూయ్ సంటి బాబూ' అంటూ దాగుడుమూత లాడిస్తే యెంత బాగా నవ్వుతాడో! బలే బలేగా ఉంటాది! ... బాబూ! మా సంటి బాబు నన్ను 'తాతా' అనే పిలుస్తాడు—కోప్పడకండేం?

ఆనందరావు : ( నవ్వాడు. ) కలలు కంటూ మబ్బుల్లో దాకా వెళ్ళిపోయావు!

నరసయ్య : మరే, బాబూ, మబ్బుల్లో బలే సల్లగా ఉంది — మీరూ రండి సంటిబాబుతో ఆడుకుందాం.

( హఠాత్తుగా వీధిలో ఎవరిదో ఆడ గొంతు 'కెవ్వు'న అరిచింది. "రక్షించండి, రక్షించండి" అని భయంతో, బాధతో మూడు నాలుగుసార్లు కేకలు వేసింది. ఎవరో వేగంగా పరుగెడుతున్న చప్పుడు దూరం నుంచి దగ్గరకు వచ్చింది. కాంపౌండ్లో ఆల్సేషియన్ కుక్క భయంకరంగా అరుస్తోంది. ఏమిటో అర్థంకాక ఆనందరావు, నరసయ్య ముఖాలు చూసుకున్నారు. నరసయ్య చటుక్కున బయటికి పరుగెత్తాడు. గుమ్మం దగ్గర నిలబడి చూస్తున్నాడు ఆనందరావు. "ఆఁ. ఆఁ. టైగర్! ఇలా రా" అంటున్న నరసయ్య గొంతు విని మొరగడం మానేసింది.

"రండమ్మా — రండి. ఏం బయం లేదు రండి" అని నరసయ్య కంఠం దగ్గర్లో వినబడింది. వెంటనే నరసయ్య వచ్చాడు. అతని వెనక సుమారు ఇరవై సంవత్సరాల అందమైన అమ్మాయి వచ్చింది. ముఖంలో ఆందోళన, భయం— ఆయాసంతో వగరుస్తోంది. బెదురు బెదురుగా చూస్తోంది. ఆమె సాదా చీరలో ఉంది. ఆటువంటిదే జాకెట్

ఆకొండి వెంకటరత్నం

అయినా శుభ్రంగా ఉన్నాయి. భుజానికి ఓ పాత ఎయిర్ బాగ్ వేలాడుతూంది.

ఆమె ముఖంలోకి తదేకంగా చూస్తూ సర్వస్వాన్నీ మరిచిపోయాడు ఆనందరావు. )

నరసయ్య : కూసోండమ్మా. అలా సోఫాలో కూసోండి. ( ఆమె బిత్తరపోతూ రెండడుగులు వేసి ఆగిపోయింది. )

నరసయ్య : కూసోండమ్మా, నష్టేం. ఆ, రౌడీ పారిపోయాడుగా, ఇంకా బయమేఁ!

ఆమె : ( తన కాళ్ళకేసి చూసుకుంది. వంగి, కాలికున్న హవాయ్ స్లిప్పర్ తీసి చేత్తో పట్టుకుంది. ) నా జోడు ... రెండో జోడు ఎక్కడో జారిపోయింది. ( వాళ్ళ ముఖాల్లోకి కాస్త విచారంగా చూసింది. ) వీధిలో ఎక్కడైనా దొరుకుతుందేమో ... ( బయటికి వెళ్ళబోయింది. )

నరసయ్య : ఆగండమ్మా.

ఆమె : ( ఆగి, భయంగా చూసింది. )

నరసయ్య : రే పెతుక్కోవచ్చుగాని, ఆ సెప్పుగోడవా ఒదిలెయ్యండి. ( ఆనందరావు చూపుల్ని గమనించి ) బాబూ ... బాబూ ...

ఆనందరావు : ఆఁ? ఆఁ. ఆఁ. నువ్వెళ్ళి ఫ్రిజ్లో కూల్ డ్రింక్ ఒకటి తీసుకురా.

నరసయ్య : ( లోనికి వెళ్ళాడు. )

ఆనందరావు : రండి, కూర్చోండి.

ఆమె : ( చేతిలో స్లిప్పరు గోడవార వదిలేసి, నెమ్మదిగా సోఫా దగ్గిరికి వెళ్ళింది. ఎయిర్ బాగ్ తీసి క్రింద పెట్టింది. )

ఆనందరావు : కూర్చోండి.

ఆమె : ( సోఫాలో ఓ చివర్న ఇబ్బందిగా కూర్చుంది. )

ఆనందరావు : పరవాలేదు — స్తిమితంగా జారబడి కూర్చోండి. ముక్కుతో గట్టిగా ఊపిరి పీలుస్తూ, నోటితో విడిచిపెడుతూ— ఇలా నాలుగైదు సార్లు చేస్తే ఆయాసం తగ్గుతుంది. ( బై.

ఆమె : ( అతను చెప్పినట్టు చేసింది. )

ఆనందరావు : ఎలా ఉంది? కాస్సేపు విశ్రాంతి తీసుకోండి.

ఆమె : ( సోఫాలో జారబడి, ముఖం మీద పడే జుట్టు సవరించుకుంది. పైట చెంగుతో చెమట తుడుచుకుని కళ్ళు మూసుకుంది. )

ఆనందరావు : నరసయ్యా! మంచి తువ్వాలొకటి చల్లటి నీళ్ళలో తడిపి పట్రా. ( గట్టిగా పిలిచాడు. )

ఆమె : ( అతని గొంతు విని ఎందుకో ఉలిక్కిపడి లేచి నిలబడింది. భయంతో చుట్టూ చూస్తోంది. )

ఆనందరావు : ఏం అలా భయపడుతున్నారు? ఇక్కడి కెవరూ రారులెండి. ( కీగా కూర్చోండి.

ఆమె : ( కూర్చుంది. కాస్త కాస్త మనిషి స్తిమిత పడుతూంది. )

ఆనందరావు : ఆఁ. నన్ను ఆనందరా వంటారు. మీ పేరు తెలుసుకో వచ్చా?

ఆమె : శారద!

( నరసయ్య కూల్ డ్రింక్ సీసా, తడి తువ్వాలు పట్టుకొని వచ్చాడు. డ్రింక్ సీసా టీపాయ్ మీద పెట్టాడు. )

శారద : నాకీ ఊళ్ళో తెలిసినవాళ్ళు కూడా లేరు.

ఆనందరావు : మరెందుకొచ్చారు?

శారద : ఇంటర్‌వ్యూకోసం వచ్చాను.

ఆనందరావు : అలాగా! ఇంటర్‌వ్యూ — అంటే ఉద్యోగానికా?

శారద : అవును. ఈ ఊళ్ళో 'జంగ్లీదాస్ కంపెనీ' ఉంది — మీకు తెలుసా?

ఆనందరావు : జంగ్లీదాస్ కంపెనీ? ... ఆఁ ... ఎప్పుడో పేరు విన్నట్టు గుర్తు.

శారద : భలేవారే! (నవ్వింది) మీ ఊళ్ళో ఉన్న కంపెనీ కూడా మీకు సరిగా తెలియదన్న మాట! పైగా ఆ పేరు చూడండి ...

నరసయ్య : ఈ మధ్యన మా బాబు అలాటి యేమీ పట్టించుకోటం లే దమ్మాయిగారూ. రెండేళ్ళ నించీ ఈ సొంతింట్లో జరిగేది కూడా చెప్పలేదు.

శారద : అదేమిటి!

నరసయ్య : అదంతా ఓ కతలే, అమ్మా! అసలేటి జరిగిందంటే ...

ఆనందరావు : నరసయ్యా! (మందలింపుగా) మాట్లాడకు. నీ కథలు వింటే ఈవిడ జడుసుకుంటుంది. (గ్లాసులో బ్రాందీ పోసుకుంటున్నాడు.)

నరసయ్య : మాటాణ్ణుగాని, బాబూ — ఆ గ్లాసు మాత్రం ...

ఆనందరావు : (కొంచెం కోపంగా) కాస్సేపు నోరు మూసుకుని కూర్చుంటావా — పోయి పడుకుంటావా?

నరసయ్య : మాట్లాడన్లెండి, బాబూ!

ఆనందరావు : (నెమ్మదిగా తాగుతూ, శారదతో) చెప్పండి — తరవాతేం జరిగింది?

శారద : 'జంగ్లీదాస్ కంపెనీ' — పేరు విచిత్రంగా లేదూ? పేరులాగే ప్రొప్రయిటరు కూడా చిత్రంగా ఉన్నాడు. పెద్ద పెద్ద మీసాలు, ఎర్రటి కళ్ళు, నున్నటి బట్టతల, వెడల్పాటి ముఖం, లావుగా, ఎత్తుగా తారుడబ్బాలా ఉన్నాడు. మనిషి అంత భయంకరంగా ఉన్నాడా — మాటమాత్రం కీచుగా ఉంది. ఏనుగు ఘీంకరిస్తే పిచిక అరుపు వినిపించిందనుకోండి — అచ్చం అలాగే ఉంది. గొంతు వింటే నవ్వొస్తుంది. కాని ...

నరసయ్య : ఆ మద్దె స్నేనో మడిసిని సూశా నమ్మాయిగారూ. ఆడు కూడా సరిగ్గ ...

ఆనందరావు : నరసయ్యా!

నరసయ్య : (టుక్కున చేత్తో నోరు మూసుకున్నాడు.)

శారద : (ఓ సారి నరసయ్యను చూసి నవ్వు దాచుకుంది.)

ఆనందరావు : చెప్పండి.

శారద : ఆఁ. అతను నెల్లాళ్ళ క్రితం పత్రికలో ఓ ప్రకటన చేశాడు, టైపిస్టు కావాలని. నేనూ దరఖాస్తు పెట్టాను. ఈ రోజు మధ్యాహ్నం టూ టు ఫైవ్ ఇంటర్‌వ్యూ జరగాలి. ఉన్నది ఒకటే ఉద్యోగం. రెండువందల ఏభై మంది వచ్చారు. బి. ఎలు, ఎమ్.ఎ లు. అందులో ఆడవాళ్ళు ఏభై మంది! అప్లై చేసిన వాళ్ళల్లో — ఇంటర్ విల్ బి హెల్డ్ — ఇంటర్ విల్ స్టైన్ టొయర్ గేసు. నాకా ఉద్యోగం వస్తుందన్న ఆశలేదు. అయినా, ఇంటర్‌వ్యూ ముగిసేవరకూ ఉండక తప్పలేదు. ఆ జంగ్లీదాస్ వచ్చేసరికే నాలుగయింది. ఇంటర్‌వ్యూ పూర్తయ్యేసరికి తొమ్మిదయింది.

నరసయ్య : అయ్యో ముండాకొడుకు! అర్ధరాత్తిరిదాకా ఆడకూతుర్ని కూసోబెట్టేశాడన్నమాట! (అనవసరంగా మాట్లాడానన్న స్పృహ కలిగి మళ్ళీ నోరు మూసుకున్నాడు.)

శారద : ఏం చేస్తాం! అవసరం కొద్దీ వచ్చారు కదా — వచ్చినట్టు కూర్చుంటార్లే అని అతని ఉద్దేశం. (ఆనందరావుతో) అంతసేపు కూర్చోబెట్టి పైగా ఎలాంటి ప్రశ్నలు వేశాడో తెలుసాండీ? 'లాల్ బహదూర్ ఎవరు?' అని అడిగాడు. పూర్వం ఎవరో ఓ ఇంటర్‌వ్యూలో — ఇందిరా గాంధి అంటే మన దేశంలో ఉన్న ఓ పెద్ద నది' అని చెప్పారట్ట! అలాగే నేను కూడా — ఎత్తయిన పర్వతమనో, అందమైన కట్టడమనో చెబుతా ననుకున్నాడు. కాబోలు!

ఆనందరావు : (నవ్వుతూ) మీరేం చెప్పారు?

శారద (చిరుకోపంతో) ఏం — ఆ జంగ్లీదాస్‌లా మీక్కూడా వేళాకోళంగా ఉందా?

ఆనందరావు : లేదు లెండి. మీ రేదైనా చిత్రంగా చెప్పారేమో విందామని!

శారద : ఏం లేదు. 'దేశం మరిచిపోయిన అసలైన సేవకుడు, కొద్దికాలంమాత్రం భారత ప్రధాని, మహా మనీషి, కీర్తిశేషుడు' అని సూటిగా చెప్పాను.

ఆనందరావు : వెరీ గుడ్! తరవాతేమైంది (కుతూహలంగా)?

శారద : (విసుగ్గా) ఇంకా ఏవేవో చచ్చు ప్రశ్నలన్నీ వేశాడండీ. 'నీకే జాకెట్లు నచ్చుతాయి? బుట్ట చేతులవా, పొట్టి చేతులువా?' 'ముక్కుపుడక పెట్టుకుంటే పెరిగే నీ అందాన్నెప్పుడైనా చూసుకున్నావా?' 'లిప్‌స్టిక్‌లో ఉండే విష పదార్థం నీకు తెలుసా?' 'రిస్ట్ వాచీకి ముఖ్యంగా ఎన్ని ముళ్ళు కావాలి?' 'అవసరమైనప్పుడు నీ అందాన్ని ...' ఉహుఁ. ఈ ప్రశ్న నా నోటితో చెప్పలేను. ఇలాంటివే నండి అన్నీని! భోడి మొహం వీడూను! 'నీకూ నీ ఉద్యోగానికీ ఓ నమస్కార'మని చెప్పి బయట పడేసరికి — ఏమండీ! ఇప్పుడు టైమెంతయింది?

ఆనందరావు : (వాచీ చూసి) క్వార్టర్ టు లెవెన్!

శారద : మరి నాకు సెలవియ్యండి. వెళ్ళిపోతాను. (ఎయిర్ బాగ్ తీసుకుంది.)

నరసయ్య : మాంచి బావుందమ్మాయిగారూ! ఈ రాత్తిరిపూ టెక్కడి కెడతారు! అప్పుడే మరిసిపోయారేటండా కటి సంగతి?


ఆనందరావు : శారదగారూ! మీ రిప్పుడెక్కడికీ వెళ్ళడానికి వీల్లేదు. ఈ రాత్రి ఇక్కడే పడుకోండి. ఉదయాన్నే నరసయ్యని తోడిచ్చి రైలెక్కిస్తాను.

శారద : ప్లీజ్! పన్నెండు గంటలకి ఏదో రైలు

సవరణ
రేడియోలో ప్రతి ఆదివారం
రామాయణం వినిపిస్తున్న
ఉషశ్రీ భారతం
(18 పర్వాలు 500 పుటల వచనం)
పునర్ముద్రితమై సంక్రాంతికి వస్తున్నది. లోగడ డిసెంబరు 25 వ తేదీ సంచిక ప్రకటనలో తెల్పబడినట్టు డిసెంబరు 15 లోగా కాక జనవరి 15 లోగా రు. 15—లు దిగువ చిరునామాకు [illegible] రిజర్వు చేసుకోండి. V.P.P. లు లేవు.
P. V. V. సత్యవతి,
భారత ప్రచురణలు, విజయవాడ—2.

చలనచిత్ర రంగంలో
పేరెన్నికగన్న పత్రిక
స్క్రీన్

ప్రపంచంలో అత్యద్భుతమైన
సినిమా ఆనందాన్ని ఇంట్లోనే పొందండి




సినిమాలలో లాగ శృంగార, హాస్య, భయానక, వ్యంగ్య చిత్రాలలో మీ అభిమాన సినిమాతారలు మనోహరంగా నటిస్తూ, నాట్యం చేస్తుండటాన్ని మీరు చూచి ఇతరులకు చూపి ఆనందించండి. 4'×3' తెరమీద విద్యుచ్ఛక్తితోగాని, టార్చితోగాని అన్ని తిరణాలలోను, ప్రదర్శనాలలోను ప్రదర్శించి గొప్ప డబ్బు గడించండి. లేదా ఇంట్లోనే ప్రదర్శించి బంధుమిత్రులను ఆనందింపజెయ్యండి. సూపర్ స్పెషల్ ప్రొజెక్టర్ వెల రు. 45/-లు. దీనితో 65 అడుగుల ఫిలింస్క్రీను, ఫిలిముల జాబితా ఉచితం. (పోస్టేజి, ప్యాకింగ్ ఖర్చులు రు. 8 లు.) అదనపు 65 అడుగుల ఫిలిం రు. 10/-లు. నేడే ఆర్డరు పంపండి.

AMERICAN HOME CINEMAS,
K. Pura, Shah Abdul Kher, Delhi-6.

ఉన్నట్టు జ్ఞాపకం. దానితో వెళ్ళిపోతాను. స్టేషను వరకూ నరసయ్యని పంపించండి. మీవాళ్ళంతా నేనొచ్చి పోయానో అని గాభరా పడుతూ ఉంటారు.

ఆనందరావు : ఫరవాలేదు రెండే ఒక్క పూటకి. అంతగా గాభరాపడే వాళ్ళైతే ఒంటరిగా ఈ ఇంటర్వ్యూకి మిమ్మల్ని పంపేవారే కాదు.


దేవి పిల్స్
REGD.
వాడండి ముఖ్యంగా అలస్యమైన,
క్రమముగాకాక పోయిన్న బాధతోకూడిన,
లేక ఆగిపోయినబహిష్టుకు
SEALED PACKING: 28 & 14 TABLETS
AVAILABLE AT ALL CHEMISTS
Mfrs.: SEENU & CO., MADRAS-21


శారద : నిజమే. ఇప్పుడుమాత్రం వాళ్ళు పంపితే వచ్చానా! స్నేహితురాలి ఇంటికి వెళ్తున్నానని చెప్పి ఇలా వచ్చేశాను.

నరసయ్య : అయితే, అబద్ధాలు చెప్పొచ్చారన్నమాట! అబద్ధాలాడ్డం శానా తప్పమ్మాయిగారూ!

శారద : అవును, నరసయ్యా, అబద్ధాలాడటం తప్పే. కాని ... ( ముఖంలో విచారం అలుముకుంది) ఏ పరిస్థితుల్లో నేను అబద్ధం చెప్పానో తెలిస్తే నువ్వుకూడా అబద్ధానికే ఓటు వేస్తావు. ( చిన్న విరామం ) మా నాన్న బడిపంతులు. చిన్న పిల్లలకి పాఠాలు చెప్పి చెప్పి తను కూడా ఎన్నో పాఠాలు నేర్చుకున్నాడు. అయినా, జీవితాన్ని తియ్యగా చేసుకోలేక పోయాడు. ఎప్పుడూ బాధలు, కష్టాలతో, ఇబ్బందులతో ఇల్లంతా విషాదంగా ఉంటుంది. ఆ ఇంటికి పెద్దకూతుర్ని నేను. నాన్న రక్త మాంసాల్ని పిండి నేను చదువుకున్నాను. ఇప్పుడు నాన్న రిటైర్డై, (ప్రైవేట్లు చెప్పుకునే ఓపిక కూడా లేక, 'పైసా అయినా సంపాదించలేక పోతున్నానే' అని కుమిలిపోతున్నాడు. అమ్మకి టి. బి. వైద్యం లేదు. గుండెలో కోస్తున్నట్టు ఎప్పుడూ దగ్గుతూ ఉంటుంది. అలా దగ్గుతూ దగ్గుతూ ఎప్పుడో ప్రాణం విడిస్తే ... ( దుఃఖంతో గొంతు పూడుకుపోయింది. )

నరసయ్య : ఇసారపడకం డమ్మాయిగారూ. కష్టాలు కలకాలం ఉండవు.

శారద : ముగ్గురు తమ్ముళ్ళు, ఇద్దరు చెల్లెళ్ళు. వీళ్ళందరికీ చదువులు, పెళ్ళిళ్ళు ఎలా? ఎలా చెయ్యాలివన్నీ? ఉద్యోగం చేస్తానంటే నాన్న వీల్లేదంటాడు. 'పెళ్ళిచేసుకుని అత్తవారి ఇంటికి వెళ్ళాల్సిన దానవు. నిన్ను ఉద్యోగాని కెలా పంపించమంటావు, తల్లీ!' అని కన్నీళ్ళు పెట్టుకుంటాడు. ( బరువుగా నిట్టూర్చింది. కళ్ళలో తడి వస్తుంది. ) ఎలా చెప్పండి? నేను చదివిన చదువెందుకు? జీవితంలో ఆయన నేర్చుకున్న పాఠాలెందుకు? ఎంత చెప్పినా వినడు. ఆయన బాధ చూడలేక, ఆయన్ని ఒప్పించలేక — అబద్ధం చెప్పి ఇలా వచ్చాను.

నరసయ్య : ప్చ్! ఏటోనమ్మా స్త్రితవైన బతుకులు. ఏదేమైనాగా నమ్మాయిగారూ! రాత్రిపూట పెయాణం మంచిది గాదండి. ఆ రైల్లో మళ్ళా ఏదైనా జరిగితే? వద్దు — యెళ్ళొద్దు. ఈ పూట కేదో గాబరాపడ్డా రేపు మిమ్మల్ని చూస్తంతోసినే ర్లండి మీవోళ్ళు. మీ రస్సలు కనబడకనేపోతే ...

శారద : ( బాధగా ) పిచ్చోడు. నేను లేకపోతే మా వాళ్ళంతా దిక్కులేని వాళ్ళై పోతారు.

ఆనందరావు : ( నరసయ్యతో ) ఆవిడ ఎక్కడికీ వెళ్ళరు గానీ, నువ్వెళ్ళి ఇవతలి గదిలో పక్క వెయ్యి.


నరసయ్య : అలాగే, బాబూ! ( లోపలికి వెళ్ళాడు. )

శారద : ( సోఫాలో కూలబడింది. ) నాకోసం అమ్మ, నాన్న ఎంత ఆందోళన పడుతూ ఉంటారో! తమ్ముళ్ళు, చెల్లాయిలు నిద్రపోకుండా చూస్తుంటారు. చంటి తమ్ముడు నేను లేకపోతే పాలయినా ముట్టుకోడు. ఏం చేసి పెడుతున్నాడో, ఏమిటో? నాన్న నిద్ర మానేసి ఊరంతా వెదుకుతూ ఉంటాడు. ఈ బెడద లేకపోతే ఈ పాటికి హాయిగా ఇంట్లో ఉండేదాన్ని.

ఆనందరావు : ఒక్కోసారి ఇలాంటి అనుకోని పరిస్థితుల్లో ఇరుక్కుంటాం. సరే— విరాగ్గా ఉందేమో స్నానం చేస్తారా బాగా నిద్ర పడుతుంది? అన్నట్టు మీరు భోజనం చేశారా? సారీ ఫర్ మై లేట్ ఎంక్వయిరీ. చేసి ఉండరు — టైమేదీ? ! ముందు వెళ్ళి స్నానం చెయ్యండి. తరవాత భోజనం చేద్దురుగాని. నరసయ్యా! ( లోనికి పిలిచాడు. ) ఈవిడకి బాత్ రూమ్ చూపించు! ... అలా వెళ్ళండి ...

శారద : ( చిన్నగా నవ్వింది. ) నా అనుమతి లేకుండా నా కార్యక్రమాలన్నీ మీరే నిర్ణయిస్తున్నారే! నా కెందుకో భయంగా ...

ఆనందరావు : మీరేమీ మరోలా అనుకోకండి. నిజం చెబుతున్నాను — మీరు భయపడేంత

ఆ! ఆదీ వరస! మంఘారామ్ వారి గ్లూకోజ్ మిల్క్ బిస్కట్లను హాయిహాయిగా నమలండి. కరకరలాడే కమ్మని రుచిగలవి — మీకు ఆరోగ్యంతో పాటు శక్తి నిచ్చేందుకు సహజమైన శ్రేష్ఠతగలవి.
అందుకే ఇవి చాలా శ్రేష్ఠమైనవి. ఒకటి రుచి చూడండి! ఇతర బిస్కట్లకన్న మంఘారామ్ వారి బిస్కట్లనే అందరూ ఎందుకు కొంటారో మీకే తెలుస్తుంది
మంఘారామ్ & సన్స్ బెంగళూరు
మేలైన బిస్కట్లు, వేఫర్లు, కుకీస్ తయారుచేయువారు

దురుద్దేశ మేదీ నాలో లేదు.

శారద : అహా. అందుకన్నాడు. . . (ఎలా చెప్పాలో తోచలేదు.)

ఆనందరావు : మీ ఊహ నాకు తెలుసులెండి. ఆడవాళ్ళెవరూ కనిపించని ఓ తాగుబోతు ఇంట్లో ఒంటరిగా ఓ రాత్రి ఎలా గడపడమా అని ....

శారద : ఛ! ఛ! అవేం నే నాలోచించలేదండి.

ఆనందరావు : ఆలోచించినా తప్పు లేదు. ఇక్కడ పరిస్థితి అలాగే ఉంది. నేను తాగుతాను కాని, దుర్మార్గుణ్ణి కాదు, శారదగారూ! కాకపోతే కొంచెం చనువు తీసుకుంటున్నాను — మన్నించండి. మిమ్మల్ని చూడగానే నా హృదయంలో ఏవో కొత్త కెరటాలు జన్మించాయి. ఆ కెరటాల ఒడిలో నా మనస్సు ఊగులాడుతూంది— లైక్ ది స్వీటెస్ట్ ఫ్రూట్, విల్ నెవర్ బి ఎ బ్రూట్! ఏదో చెప్పలేని ఆత్మీయత నన్ను మత్తుగా పట్టుకుంది. నా కెంతో సన్నిహితమైన రూపం, కంఠం, వెన్నెల వంటి పాట ... (వాక్యం పూర్తి చెయ్యలేదు. శారద ముఖంలోకి రెప్పవెయ్యకుండా చూస్తూ నెమ్మదిగా ఆమె వైపు అడుగులు వేస్తున్నాడు.)

శారద : (బెదురుగా వెనక్కి కదులుతూంది.)

(నరసయ్య వచ్చాడు.)

నరసయ్య : బాబూ! పచ్చేశాను. మంచినీళ్ళు కూడా పెట్టాను.

ఆనందరావు : (ఆగిపోయాడు.)

శారద : (తేలిగ్గా నిట్టూర్చింది.)

ఆనందరావు : ఆఁ. ఈవిడ స్నానం చేస్తారు. లోపలికి తీసుకెళ్ళు.

నరసయ్య : రండమ్మాయిగారూ!

(శారద నరసయ్యతో లోనికి వెళ్ళింది.)

ఆనందరావు : (కాస్సేపు ఏదో ఆలోచనతో పచార్లు చేశాడు. సోఫాలో కూర్చుని గ్లాసులో బ్రాందీ నెమ్మదిగా గుటకలు వేస్తున్నాడు.)

(నరసయ్య వచ్చాడు.)

నరసయ్య : మళ్ళీ తాగుతున్నారా, బాబూ! ఆ యమ్మాయిగారిక్కడున్నంతసేపైనా దీన్ని మరిసిపొండి, బాబూ!

ఆనందరావు : (చిరునవ్వు నవ్వాడు.) దీని మాటకేంగాని, నరసయ్యా, శారదని చూస్తే నీ కేమనిపిస్తోంది?

నరసయ్య : ఏవోఁ, బాబూ, నా కేటి తెలుస్తాది! కస్టాల్లో ఉంది, శానా మంచిదాన్లా గుంది.

ఆనందరావు : కాని, నాకుమాత్రం తియ్యటి వెలుగుతో ఇల్లంతా నిండిపోయినట్టుంది. ఏవేవో జ్ఞాపకాల పరిమళాలు! నా లక్ష్మిని మరిపించే శక్తి ఈమెకి ఉందేమో —లేకపోతే ఏమిటి నాలో ఈ సంచలనం?

నరసయ్య : మరే, బాబూ — మీరు సెబుతూంటే నా మట్టిబుర్ర కూడా పనిసేస్తోంది. లచ్చిమమ్మగారి గొంతు కచ్చం ఇలాగే ఉండేది.

**అనృతం**

ఒక అబద్ధం చెప్పడం అంటే తానెంత అవివేకంగా ప్రవర్తిస్తున్నదీ తెలుసుకోవాలి. ఆ ఒక్క అబద్ధం కప్పిపుచ్చుకోవడానికి మరో ఇరవై అబద్ధాలాడవలసి వస్తుంది.

— పోప్

(కొత్తగా పెట్టుకున్న బొట్టు దిద్దుకుంటూ, తడి ముంగురులు సవరించుకుంటూ శారద వచ్చింది.)

ఆనందరావు : అప్పుడె స్నానం అయిపోయిందా!?

శారద : లేదు. స్నానం చెయ్యాలనిపించలేదు.

ఆనందరావు : మీరు నా మాట వినడం లేదన్నమాట! సరే భోజనమైనా చేస్తారా?

శారద : ఊహుఁ. ఆ మాట కూడా వినను. 'ఆకలి లేకుండా భోజనం చేస్తే మళ్ళీ జన్మలో రాబందువై పుడతా'రని పూర్వం ఎవరో శపించారట!

నరసయ్య : ఆఁ అదంతా ఉత్తదమ్మాయిగారూ. ఈ జనమలో ఆకలితో వచ్చేవాడికి తిండి సూపించమనండి!

ఆనందరావు : నరసయ్యా! ఆవిడచేత అన్నం తినిపించడం మన తరం కాదు. కాస్త టిఫిన్ చేస్తారు. బిస్కట్లు, పళ్ళు అవీ పట్రా. కూల్‌డ్రింకులు కూడా.

నరసయ్య : (తల ఊపి లోపలికి వెళ్ళాడు.)

శారద : మీరు నా కోసం అనవసరం ఏర్పాట్లన్నీ చేస్తున్నారు.

ఆనందరావు : అనవసర మేమిటండీ! అతిథిసత్కారం! .. ఆఁ ఆ జంక్షన్ దాస్ కంపెనీలో ఉద్యోగం వస్తే ...

శారద : చంపారు! ఆ ఉద్యోగం నాకు రావడమా! ఉద్యోగాలు అంత త్వరగా రావండీ, మహానుభావా! ఏ మంత్రిగారిదో రికమండేషనైనా ఉండాలి. నాలుగైదువేలు దక్షిణైనా ఇచ్చుకోవాలి. ఇంక నాలాంటి వాళ్ళు — అంటే ఏ కాగితాలూ లేనివాళ్ళు ... (చిన్న విరామం.) ఓ సారి ఓ గవర్నమెంటు ఆఫీసులో నాకు ఉద్యోగం రాబోయింది. కాని, నేనే వద్దన్నాను.

ఆనందరావు : ఏం?

శారద : ఎలా చెప్పమంటారు! ఆ ఆఫీసులో పగటి పూట పనిచేస్తున్నట్టు నటిస్తే చాలుట! రాత్రుళ్ళుమాత్రం ... (వాక్యం పూర్తి చెయ్యలేకపోయింది. బరువుగా నిట్టూర్చింది.)

ఆనందరావు : అర్థమైంది లెండి. చదువుకీ, సంస్కారానికీ సంబంధం లేదని ఋజువు చెయ్యడానికి అలాంటి వాళ్ళు లేకపోతే ఎలా?

(రెండు మూడు రకాల పళ్ళు, బిస్కట్ల పేట్లు, డ్రింకులు ట్రేలో పెట్టుకుని నరసయ్య వచ్చాడు. టీపాయ్ మీద పెట్టాడు.)

నరసయ్య : తీసుకోండమ్మాయి గారూ!

శారద : అయ్యబాబోయ్! ఇవన్నీ నేను తినడమే! (చిరునవ్వుతో ఆనందరావుతో) రేపు డాక్టరు బిల్లు కూడా మీరే ఇవ్వాల్సుంటుంది. మీరూ సాయం చెయ్యండి.

ఆనందరావు: ఊహుఁ. మీరు తీసుకోండి.

శారద: తీసుకోండి. మీ ఇంట్లో మీకే మొహమాటమా?

(బిస్కట్లప్లేటు ఒకటి అతనికి అందించింది.)

ఆనందరావు: (చిరునవ్వుతో తీసుకుంటూ) నా ఇంట్లో నాకే ఆతిథ్యం! వెల్! ఇటీజ్ ఎ ప్యాన్వేవ్ ఇన్ డీడ్!

(ఇద్దరూ నవ్వుకున్నారు. బిస్కట్లు నెమ్మదిగా తింటున్నారు.)

శారద: మీ రేం చదువుకున్నారు?

ఆనందరావు: బి. ఎ. లిటరేచర్. ఐ లైక్ పొయట్రీ.

(గ్లాసులోకి బ్రాందీ పోసుకున్నాడు.)

శారద: మీరేం చేస్తూ ఉంటారు?

ఆనందరావు: (గ్లాసు చూపిస్తూ) ఇదిగో, తాగుతూ ఉంటాను. సీసాలు, పుస్తకాలు నాకు ఆప్తులు. వీటితో మాట్లాడ్డం నా పని.

నరసయ్య: అదిగో సమ్మాయిగారూ, ఆ తాగడం వద్దనే సెబుతా ఉంటాను—బాబుగా రినిపించుకోరు.

ఆనందరావు: అన్నట్టు నా కింకో పనుంది—ఇదిగో మా నరసయ్య పాడే సంగీతం. . .

శారద: నరసయ్య పాడతాడా! మంచి పాట పాడు, నరసయ్యా, వింటాను.

ఆనందరావు: అబ్బే అసలు సంగీతం కాదు లెండి. అతను చేసే హితబోధలు నాకు సంగీతంలా కమ్మగా వినబడతాయి. అందరూ పాడలేనట్టే, అందరూ హితబోధలూ పాటించలేరు.

నరసయ్య: అదండమ్మాయిగారూ! ఇలాగే యేదోటి సెబుతుంటారు. ఆరోగ్గం పాడై పోద్దని మీరేనా సెప్పం డింటారేమో. ఏవమ్మాయిగారూ! ఇది తాగితే ఆరోగ్గం సెడిపోదూ?

శారద: మహచక్కగా చెడిపోతుంది.

నరసయ్య: ఇనండి, బాబుగారూ.

ఆనందరావు: నువ్వూరుకో. (శారదతో) మీ రేమీ తినడం లేదు.

శారద: అయితే, మీ రిలా తాగుతుండడమేనా పని? మరి సంపాదనా అదీ. . .

నరసయ్య: ఆరికేమమ్మా! వంద్దెకరాల పల్లం బూవుంది! బంగారం పండుద్దనుకోండి! ఆరికేటోటు!

శారద: అదా సంగతి! సంపాదించే అవసరం ఈయనకేమాత్రం లేదన్న మాట: (చిన్నగా నవ్వుతూ) ఇంకెవళ్ళో ఆ పొలాల్లో కష్టపడి పనిచేస్తుంటే ఆ ఫలితమంతా ఇంట్లో కూర్చుని ఈ ద్రావకాల ద్వారా అనుభవిస్తున్నారన్న మాట. ఏమండీ! ఇలా తాగుతూ లేజీగా కూర్చోవడం తప్పుకదూ?

ఆనందరావు: (నవ్వాడు) తప్పా! తప్పయితే వీధి వీధికీ ఓ సారాయి...ప్రభుత్వ.. సారీ, ప్రభుత్వ సారాయి దుకాణం వెలిసేది కాదు!

శారద: (సీరియస్‌గా) ప్రభుత్వం గొడవ మన కెందుకు—మీ అంతట మీరు ఆలోచించి చూడండి. ఎన్నో సమస్యలతో దేశం అల్ల

తిరిగి వచ్చాడు నరసయ్య. అతని చేతిలో నీళ్ళగ్లాసు ఉంది.)

నరసయ్య: (వస్తూనే) అయ్యగారు లేవనీ నీ పన్జె ప్తాను. (సోఫా సమీపించాడు. ఆనందరావు ముఖంమీద నీళ్ళు చిలకరించాడు. మళ్ళీ వెంటనే గదిలోకి వెళ్ళాడు. అంతలోనే తిరిగి వచ్చాడు. అతని చేతిలో స్మెల్లింగ్ సాల్ట్స్ సీసా ఉంది. ఆనందరావుకి వాసన చూపుతూ సోఫామీది తుండు తీసుకుని మొహం చేత్తో విసురుతున్నాడు.)

శారద: (భయపడుతూ) నరసయ్యా. . .

నరసయ్య: ఉస్! మాటాడకు.

(కొంతసేపు నిశ్శబ్దం.)

శారద: నరసయ్యా, నా మాట కొంచెం విను. (బతిమాలింది).

నరసయ్య: (తన పని మానకుండానే చిరాగ్గా) ఏటమ్మా ఏటి? సెప్పా పెట్టకుండా యెందుకు పారిపోదావనుకున్నావో ముందు సెప్పు.

శారద. . .

నరసయ్య: సెప్పమంటే? (ఉరిమాడు.)

శారద: ఏం లేదు, నరసయ్యా. మరి. . . మరి. . . ఈ ఇంట్లో భయం వేసి. . .

నరసయ్య: అన్నీ అబద్ధాలు. నిజం సెప్పు.

శారద: అబద్ధం కాదు. నన్ను నమ్ము.

నరసయ్య: (కోపంగా ఆమెని చూశాడు. భుజాన ఉన్న బాగ్‌ని చూశాడు.) ఆఁ! నీ సంగ తైలిసింది. ఏదీ ఆ సంచిలాగియ్యి!. . . ఇయ్యి!

శారద: అబ్బే. . . ఇందులో ఏం లేదు.

నరసయ్య: (తను చేస్తున్న పని మానేసి వెళ్ళి ఆమె దగ్గర్నుంచి బాగ్ లాక్కున్నాడు. జిప్ లాగి లోనికి చూసి ఆశ్చర్యంతో కొంత సేపు కొయ్యబారి పోయాడు. బాగ్‌లోంచి పది రూపాయిల నోట్ల కట్ట ఒకటి బయటికి తీశాడు. బాగ్‌ని బోర్లించి గట్టిగా దులిపాడు. ఆ బాగ్ ఖాళీది!) ఆఁ బాగానే ఉంది నీ యెవ్వారం! దొంగలనాని కొచ్చి ఎంత నంగనాచిలా మాటాడావు!

శారద: (బాధగా) నరసయ్యా!

నరసయ్య: ఏం! సేసిన పని బాగా లేదు గాని, దొంగం టే మరుక్కుమందా! (నోట్లకట్ట టీపాయ్ మీద పెట్టి ఆనందరావుకి విసురుతున్నాడు. అప్పుడప్పుడు స్మెల్లింగ్ సాల్ట్స్ ముక్కు దగ్గర పెడుతున్నాడు. ముఖం మీద నీళ్ళు చిలకరిస్తున్నాడు.)

శారద: నిజమే. నేను చేసింది తప్పు కాదన్ను. జీవితంలో నే నెప్పుడూ దొంగతనం చెయ్యలేదు నరసయ్యా. ఇదే మొదటిసారి. ఇప్పుడైనా ఎందుకు చేశానంటే. . .

నరసయ్య: (వెటకారంగా) అబ్బ! అబ్బ! ఇంకోకత మొదలేసిం దమ్మాయిగారు! (సీరియస్‌గా) ఏమమ్మా, మళ్ళీ నమ్ముతా ననుకోకు.

శారద: నేను చెప్పేది కాస్త. . .

నరసయ్య: ఆఁ ఇలా టేసా ల్ని దగ్గిర సాగవు.

శారద: (దీనంగా బతిమాలుతూ) నీకు పుణ్య మొంటుంది. నేను చెప్పేది విను.

నరసయ్య: ఇన్ను, ఇన్ను.

శారద: పోనీ ఏదీ వినద్దు. ఆయన లేవకముందే నా దార్ని నన్ను పోనియ్యి. ఆయన ముఖం చూడలేను.

నరసయ్య: ఈల్లేదు.

శారద: నరసయ్యా. మీ డబ్బు మీకు దొకిందిగా? నా తండ్రి లాంటివాడివి, కాస్త జాలి చూపించు. నన్ను వెళ్ళి పోనియ్యి ఇంకెప్పుడూ దొంగతనం చెయ్యను.

నరసయ్య: నాకా సంగతేం తెలవదు. అయ్యగారు లెగిసే దాకా మాటాడకుండా కూసో.

(శారద విధిలేక గెడ్డం కింది చేతులు ఆన్చి విచారంగా కూర్చుంది.

కొంతసేపు నిశ్శబ్దంగా గడిచింది.)

నరసయ్య: (సంతోషంగా) ఆ, అదిగో, బాబుగారు కదులుతున్నారు. బాబూ? బాబూ.

ఆనందరావు: (బరువుగా, బాధగా మూలిగాడు. నెమ్మదిగా కళ్ళు తెరిచాడు.)

నరసయ్య: అమ్మయ్య, నా పేణ మిప్పుడు గుండెల్లో కొచ్చింది.

ఆనందరావు: (మరోసారి మూలిగాడు. నరసయ్య సహాయంతో లేచి కూర్చున్నాడు. ఇద్దర్నీ ఓ సారి చూశాడు. కళ్ళు నులుముకుని మళ్ళీ చూశాడు.)

మీ రిద్దరూ ఇంకా నిద్ర పోలేదూ?

నరసయ్య: ఏం నిద్దర, బాబూ! ఈ రాత్రి శివరాత్రే! ఈ యమ్మెంత పన్జేసిందో సూశారా! ఈవిడ సెప్పినవన్నీ అబద్ధాల్లాగే ఉన్నాయి. మీకు మత్తుమం దిచ్చింది, బాబూ! ఇనప్పెట్టెలా తీసిందో గాని ఇదిగో నోట్ల కట్ట—సంచీలో యెట్టేసుకుంది!

ఆనందరావు: (ఆశ్చర్యపడ్డాడు.)

నరసయ్య: మరే, బాబూ! ఠైగరరవకపోతే ఈ యమ్మ సల్లగా జారిపోయేది! గేటు కాడుండగా పట్టుకు లాక్కొచ్చాను. అస లెవ్వారవేటో కనుక్కోండి.

ఆనందరావు: (ఓ సారి శారదను పరికించాడు.) శారదగారూ! ఇతను. . .

శారద: (అప్పటివరకూ దాచుకున్న దుఃఖాన్ని ఇక భరించలేకపోయింది. ఒక్కసారిగా బావురుమంది.)

ఆనందరావు: (కొంచెంసేపు విరామం తరవాత) ఏడవకండి. మిమ్మల్ని నే నేమీ అనను.

శారద: ఆనందరావుగారూ. . . నన్ను క్షమించకండి. . . మీ ఇష్టం వచ్చిన శిక్ష విధించండి. . . నేను దొంగని. . . నేను దొంగని . . . (ఏడుస్తూంది.)

నరసయ్య: మీరు జాలిపడి ఇడిసి పెట్టేస్తారని ఏ సేటో సెప్తంది, బాబూ! ఇందాకట్లాగ ఇదికూడా దొంగేడుపేమో?

శారద: కాదు, నరసయ్యా. నాది నిజమైన కన్నీరు. (కొద్ది సేపటికి దుఃఖాన్ని నిలదొక్కుకో గలిగింది.) నేను కొన్ని అబద్ధాలు చెప్పిన మాట నిజమే. కాని, చాలా మటుకు అవన్నీ నిజాలు. ఇప్పుడు పూర్తి నిజం చెబుతాను. మాది విద్యాపురం కాదు. ఈ ఊరే.

ఆనందరావు: ఈ ఊరా! ?

నరసయ్య: ఈ ఊరే!

శారద: (చిన్నగా తల ఊపింది.) డాక్టర్ కాటభైరవం ఇంటికి పక్కన మా ఇల్లు. నేను ఇంటర్వ్యూకి రావడం అబద్ధం. అయినా, మా ఇంటి పరిస్థితు లన్నీ నిజమే, ఆనందరావుగారూ. నన్ను నమ్మండి. అమ్మకి చాలా సీరియస్‌గా ఉంది. వైద్యం చేయించడానికి డబ్బు కావాలి. ఎన్నో ప్రయత్నాలు చేశాను. ఓడిపోయాను. చివరికి విధి లేక ఈ ప్రయత్నం చేశాను. మీ టైగర్ గురించి నాకు తెలియకపోవడం వల్ల ఇక్కడా ఓడి పోయాను.

ఆనందరావు: అలవాటు లేని పనులు అలాగే ఉంటాయి లెండి. ముందుగా నిజం చెప్పవలసింది. తప్పకుండా సహాయం చేసేవాణ్ణి.

శారద: నిజం చెప్పినన్నాళ్ళూ ఎవ్వరూ సరిగ్గా మాట్లాడ లేదు. మా ఇంటి పక్కనే ఉన్న డాక్టరు, అమ్మకి మందివ్వాలంటే నా శరీరాన్ని బిల్లుగా చెల్లించ మన్నాడు. నాన్నకి తెలిసిన స్నేహితుగారి ఇంటికి అప్పు కోసం వెళ్ళాను. నా జీవితాన్ని కొన్నాళ్ళ పాటు ఆయనకి వకాల్తా ఇమ్మన్నాడు. ఒక ఇన్సూరెన్స్ ఏజంటు నా ఒంపుల్ని తన గదిలో ఇన్స్యూర్ చెయ్యమన్నాడు. (చిన్న విరామం). నాకు సహాయం చెయ్యాలంటే నన్ను కోరనివారు లేరు, ఆనందరావుగారూ. నా ఇబ్బందుల్ని అనుకూలంగా తీసుకుని వాళ్ళ స్వార్థాన్ని ముళ్ళలా గుచ్చుదామని చూశారు. కనీసం పరిచయమైనా లేని మిమ్మల్ని మాత్రం ఎలా నమ్మమంటారు?

నరసయ్య: ఏమైనా దొంగతనానికి రాటం మంచిది కాదు. మీ యమ్మగారిని ధరమాసుపత్రిలో యెయ్యాల్సింది.

శారద: ధర్మాస్పత్రిలో అమ్మని జాయిన్ చేసుకోవ డానికి ఐదు వందలు కావాలన్నారు. వాళ్ళకి కావలసింది డబ్బు. నాకు ముఖ్యమైంది అమ్మ ప్రాణం. ఎలా?

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడెన్సా
విలేపనముతో
చికిత్సను పొందండి
శస్త్రచికిత్స
అవసరములేదు!

నరసయ్య: బాబూ! ఇయ్యేళ్ళ కతల్లాగున్నాయి. నీతో ఎంతా అల్లిస్త్వేవ్వారంలాగుంది. ఇదంతా నిజమే అయితే మరి కానిడు ఓ దిగో పేరే చెయ్యటం, ఆడెవడో సరిగొట్టటం. . . నాకు తెలిస్తావుఎం లేదు.

ఆనందరావు: నీకు అలాగే ఉంటుందిలే. కొంచెం ఆలోచించు బుర్రలో ఏదైనా మెరుస్తుం దేమో. (శారదతో) అయితే, మీరు దొంగతనం చేసిన డబ్బుతో మిమ్మల్ని వెంట తరిమిన వాడికి వాటా ఇస్తా నన్నారా?

శారద: లేదు. రూపాయి డబ్బులు పారేశాను. దాచబోయే దాసయ్య కొంత దూరం నా వెనక పరుగెత్తాడు.

నరసయ్య: (గాలిలో వేళ్ళతో ఏవో గీతలు గీసుకుంటూ జరిగినదాన్ని—అర్థం చేసుకుని తృప్తిపడ్డాడు)

ఆనందరావు: ఓ దొంగతనం చేశానని ఒప్పుకున్నారు. (సోఫాలోంచి లేచి ఆమెని సమీపించాడు.) ఇప్పుడు మిమ్మల్నేం చెయ్యాలా అని ఆలోచిస్తున్నాను. (ఆమెని నిలువెల్లా కొంతసేపు చూశాడు.) రైట్! మీరు అబద్ధం చెప్పినా, నిజం చెప్పినా నేను పట్టించుకోను. మిమ్మల్ని శిక్షించను— పైగా మీకు సహాయపడతాను. కాని, ఓ షరతు!

శారద: (నీరసంగా) మీకూ ఉన్నాయన్నమాట షరతులు.

ఆనందరావు: (నవ్వాడు) ఏం! నేను మాత్రం మనిషిని కాదూ! మీ అందం. . . మీ శరీరం. ..

శారద: (కోపం, దుఃఖం కలగలుపుగా) ఆపండి. నా జీవితంతో మీరుకూడా ఆటలాడకండి. నాకు మీ సహాయం వద్దు. దయచేసి నన్ను వెంటనే పోలీసులకి అప్పగించండి.

ఆనందరావు: (గట్టిగా నవ్వాడు.) నన్ను పూర్తిగా వినండి. మీ శరీరం, మీ హృదయం నన్ను బాగా ఆకట్టుకున్నాయి. మీరు నాకు శాశ్వతంగా కావాలి.

శారద: అంటే! ?

ఆనందరావు: మిమ్మల్ని నేను పెళ్ళి చేసుకుంటాను. (ముఖంలో నిజాయితీ ఉంది.)

నరసయ్య: బాబూ!

ఆనందరావు: ఔను, నరసయ్యా. ఈమె కనిపించిన మొట్టమొదటి క్షణంలోనే ఈమె కళ్ళలో నా లక్ష్మి కనబడింది. అప్పట్నించి నన్ను పొద్దుతిరుగుడు పువ్వులా చేసి తన హృదయం వైపు తిప్పుకుంటూంది. ఈమె నాకు తోడుగా ఉంటే గతమంతా మరిచిపోగలనేమో?

నరసయ్య: (విప్పారిన ముఖంతో) చేసుకోండి బాబూ. అయితే, తప్పకుండా చేసుకోండి— ఆ యెదవ సీసాల జోలికేనా పోకుండా ఉంటారు.

ఆనందరావు: శారదగారు 'ఊఁ' అనాలే గాని ఇంక నాకు సీసాలతో పనేమిటి! ఈమె రూపంలోనే



ఆలోచన

చిత్రం: పి. ఆగాచార్య (కరీంనగర్)

కాదు, మంచితనంలోకూడా నా లక్ష్మిని మరిపిస్తుంది. నా జీవితాన్ని పువ్వుల్లో నడిపే తియ్యటి ప్రేమగీతం మళ్ళీ వినిపిస్తుంది. అవును, నరసయ్యా, నా మనుగడకి మళ్ళీ ఒక అర్థం ఏర్పడుతుంది.

శారద: ఇదో కొత్త రకం హాస్యమా?

ఆనందరావు: కాదు. నమ్మలేని నిజం. ఇన్నాళ్ళూ నా బాధలో లోకం బాధని మరిచిపోయాను. అందుకే నాలో మార్పు అందరికీ ఆశ్చర్యంగా ఉంటుంది. మీకు హాస్యంలా తోచింది. . . మిమ్మల్ని చూసినప్పటి నుంచి నాలో పరిమళిస్తున్న ఒక వింత ప్రేమ ఇప్పుడీ రూపంలో బయట పడింది. సౌమ్యతని నా మీద మత్తు మందులా జల్లారు మీరు. మీ జీవితం, మీ బాధలు, మీ సమస్యలు నా కళ్ళని మళ్ళీ మనుషుల వైపు మళ్ళించాయి. ఇకమీద మీ ద్వారా సమాజం కోసం పాటుపడతాను.

శారద: ఐతే మాత్రం నే నొప్పుకుంటానని ఎందు కనుకుంటున్నారు? !

ఆనందరావు: లేదు. అనుకోలేదు. నిర్ణయం మీ ఇష్టానికే విడిచి పెడుతున్నాను.

నరసయ్య: (చాలా సౌమ్యంగా) మా బాబుగారు శాలా మంచాయన. ఒప్పుకోం డమ్మాయి గారూ. ఈ పెళ్ళి కొప్పుకోండి.

ఆనందరావు: తొందర పెట్టకు, నరసయ్యా. ఆమెని తాపీగా ఆలోచించుకోనియ్యి.

నరసయ్య: ఆఁ ఇందులో ఆలోసించేదేటి, బాబో! మీ రుండండి నే నొప్పిస్తాను! (ఆమెతో) అమ్మాయిగారూ, నా బుర్రలో ఏటుందో గాని ఇందాక మిమ్మల్నేటేటో మాట్లన్నాను. ఆ కోపమంతా బాబుగారి మీద సూపించక ండి. (బతిమాలుతూ) ఒప్పుకోండ మ్మాయిగారూ.

శారద: (తనలో తానుగా) సరి. . . పెళ్ళి చేసుకుని వెళ్ళిపోతే. . . అమ్మ, నాన్న, కుటుంబం. . .

నరసయ్య: మీ రా బెంగే పెట్టుకోకండి. అన్నిటికీ బాబుగారున్నారు. అందర్నీ తియ్యగా సూస్తారు.

శారద: (దీర్ఘంగా ఆలోచిస్తూంది.)

నరసయ్య: 'ఊఁ' అనండి మరి.

శారద: . .

నరసయ్య: (ఏదో ఆలోచించి) బాబుగారూ— మీ రలా సోఫాలో కూసోండి!. . . కూసోండి, సెబుతా.

ఆనందరావు: (కూర్చున్నాడు.)

నరసయ్య: అమ్మాయిగారూ! సిగ్గయితే మీ రేం మాటాడద్దు. మీకు బాబుగార్ని పెళ్ళాట్టం ఇష్టమే అయితే, యెళ్ళి ఆరి పక్కన కూసోండి. లేకపోతే... ఊఁ. . . ఉహూఁ... లేకపోతే... యేటి! అంతే సెయ్యండి. అంతే. ఆఁ!

(శారద ఆలోచనల్లోంచి తేరుకుంది. ఓ సారి ఇద్దరి ముఖాల్లోకీ చూసింది. నెమ్మదిగా సోఫా వైపు అడుగులు వేస్తూంది.

నరసయ్య ఆనందంతో, "మా బాబుగారు పెళ్ళి కొడుకాయనే, మా శారదమ్మ పెళ్ళి కూతురాయెనే" అని చిటికెలు వేస్తూ పాడుతున్నాడు.

ఆమె ఆనందరావుని సమీపించింది.

నరసయ్య పాట ఆపి, ఆమె కూర్చోగానే చప్పట్లు కొట్టడానికి చేతులు తయారుగా ఉంచుకున్నాడు.

అతన్ని చూసి నశారద చిన్నగా నవ్వింది.)

నరసయ్య: (ఆలస్యం భరించలేక) కూకోండి, మరి చప్పట్లు కొట్టాలి.

శారద: అక్కర్లేదు, చేతులు దింపు! క్షమించండి, ఆనందరావుగారూ. అన్న మీరనుకున్నట్టు జరగదు. (చకచకా వీధి గుమ్మం వైపు వెళ్ళింది. ఎయిర్‌బాగ్ తీసుకుంది.)

(ఆనందరావు, నరసయ్య తెల్లబోయారు.)

శారద: (వెళ్ళిపోతూ ఒక్క క్షణం గుమ్మందగ్గిర ఆగింది. వెనక్కి తిరిగింది. అప్పుడే విడిచిన పువ్వులా నిశ్శబ్దంగా నవ్వింది.) రేపు మా నాన్నని పంపిస్తాను, అన్ని విషయాలూ మాట్లాడుకోండి! టాటా! (వెంటనే బయటికి వెళ్ళిపోయింది.)

(ఆనందరావు ముఖం చిన్ననవ్వుతో హండ్రెడ్ కాండిల్స్ బల్బులా వెలిగింది.

నరసయ్య "అమ్మాయ్ గారమ్మాయిగారూ !! అక్కడెట్టెగరుంది! నేనూ వస్తా, ఉండండి." అని హడావిడిగా బయటికి పరుగెడుతూండగా... తెర.) ★